RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 271
బుధవారం, సెప్టెంబర్ 16, 2026, పేజీలు - 4 వెల : 2/-

అన్నీ కోల్పోయినా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకూడదు, అదొక్కటి చాలు కోల్పోయిన వాటిని తిరిగి తెచ్చుకోవడానికి
- మక్సిం గోర్కీ

### పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే
## ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

### 'ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి'
# ప్రిన్స్ ఆగా ఖాన్5ను కోరిన సీఎం

- 'ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి' : ప్రిన్స్ ఆగా ఖాన్?-5ను కోరిన సీఎం
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
- వీరి ఆధ్వర్యంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరించారు.
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నట్లు చెప్పారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (మంగళవారం) తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారుఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తప్పకుండా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై
# ఈసీ ఫోకస్




**విజయవాడ:** ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని తెలిపారు. 2026 జనవరి 1ని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబర్ 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే ఏపీలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తైన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబర్ 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున - ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబర్ 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని ఎస్?ఈసీ పరిశీలించింది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవుతోంది.

## అసెంబ్లీలో 22ఎపై చర్చ..
# రెవెన్యూ శాఖపై సీఎం సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** రెవెన్యూ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోనిలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. 22ఎపై చర్చ - బుధవారం అసెంబ్లీలో 22ూా పై చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఈ సందర్భంగా 22ఎ జాబితాపై సీఎం రేవంత్‌కు రెవెన్యూ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, సీఎస్ సంజయ్ జాజుతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్ష సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్ బాబు, వివేక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీలో 22ఎ, ఎల్ నినోపై చర్చ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహం గురించి వారు చర్చించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి: డిప్యూటీ సీఎంనవంబర్19 నుంచి 'రాజీవ్ యువ వికాసం' తొలి విడత సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఆయన సమీక్షించారు. రూ. లక్ష లోపు స్వయం ఉపాధి యూనిట్లకు తొలి విడత ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాలతో వంటశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు రూ. 25 కోట్ల నిధుల విడుదల చేస్తున్నట్లు చెప్పారు. 15 రోజుల్లో కేంద్రీకృత వంటశాలలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు.

### ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..
# కాంగ్రెస్ ఓటమి ఖాయం



**హైదరాబాద్:** ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యాని ంచారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వా ములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండ లాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు.

### తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత
# దమనకాండ నడుస్తోంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత దమనకాండ నడుస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ( ఆరోపించారు. రజాకార్ల పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులు, రక్తపు గుర్తులు కనిపిస్తాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో విముక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. (మంగళవారం) హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. నిజాం మెడలు వంచడంతో 1948 సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ గడ్డకు ముక్తి లభించిందని వెల్లడించారు. విమోచన చరిత్రను గత పాలకులు తొక్కిపెట్టారని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయి..కాగ్రెస్, బీఆర్ఎస్‌లు విమోచన వేడుకలు జరపడానికి ఎందుకు భయపడుతున్నాయని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఏంఐఎం మోచేతి నీళ్లు తాగి ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. 90వ దశకంలో హైదరాబాద్ ముక్తి దివస్ చేయాలని అనేక పోరాటాలు చేశామని ప్రస్తావించారు. గత ఐదేళ్ల నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల సారథ్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇది రాజకీయ పరమైన అంశం కాదని .. యావత్తు తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. భారత మాజీ ఉపరాష్ట్రపతితో పాటు పలువురు కేంద్ర మంత్రులు తామ నిర్వహించే విమోచన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించే



విమోచన వేడుకలకు హైదరాబాద్, తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా రావాలని కోరారు. అందుకోసమే విమోచన దినోత్సవం నిర్వహిస్తున్నాం. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది విలీనం, విద్రోహం అనేవాళ్లకు తాము తెలంగాణ స్వాత్రంత్ర్యం అంటామంటామని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం ప్రభుత్వాల విధి అని తెలిపారు. అందుకోసమే విమోచన దినోత్సవం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. (

### యూపీఐ లావాదేవీలపై
# బాదుడు

- రూ.2వేలు దాటితే ఎండీఆర్ ఛార్జీలు
- అమల్లోకి ఎప్పుడంటే?

**ఢిల్లీ:** యూపీఐ చెల్లింపుల్లో కీలక మార్పులకు రంగం సిద్ధమైంది. రూ.2 వేలకు మించిన కొన్ని యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్త విధానాన్ని ప్రకటించింది. ఇకపై వ్యక్తులు రూ.2వేలకు మించి వ్యాపారులకు చేసే పేమెంట్స్?పై 0.4 శాతం ఛార్జీ వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ మార్పులు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలపై ఈ ఛార్జీ భారం పడదు. వారు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం గతంలో మాదిరిగానే ఉచితంగానే కొనసాగుతుంది. వ్యక్తుల మధ్య జరిగే నగదు లావాదేవీలు , రూ.2000లోపు వ్యాపార చెల్లింపులు ఎండీఆర్ పరిధిలోకి రావని స్పష్టంచేసింది. రూ.2 వేలకు మించిన యూపీఐ

### వెయ్యి రోజుల పాలనపై సమాధానం చెప్పలేక
# మాపై దాడులు చేస్తారా?




**ఢిల్లీ, సెప్టెంబర్ 15 :** వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించా రు. నిన్న మళ్లీ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లోపల తన పీఆర్వో, పీఏలపై 15 మందితో దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. పోలీస్ స్టేషన్ లో దాడికి ప్రయత్నించి ంది గుండాలా?, పోలీసులా?, మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు ఎవరో తేలాలి? అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తమ వారిపై జరిగిన దాడిపైన ఎఫ్ఐఆర్ నమోదు చేయమంటే కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కంటే ఎక్కువగా పని చేస్తోందని విమర్శించారు. గుండాల మాదిరిగా పోలీస్ స్టేషన్‌లో దాడులకు తెగబడిన వారికి.. మద్దతు ఇచ్చిన వారిపై ఎఫ్ఐఆర్లు ఎందుకు నమోదు చేయట్లేదని ప్రశ్నించారు.

# బీరంగూడలో అక్రమ నిర్మాణంపై జీహెచ్ఎంసీ కొరడా

## సాయి రామ్ నగర్ కాలనీలో అదనపు అంతస్తు కూల్చివేత

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం కూల్చి వేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన పై అంతస్తు స్లాబ్‌ను సిబ్బందితో కలిసి తొలగించారు.





**నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణం:**

కాలనీలోని ఓ భవనంలో నిబంధనలు ఉల్లంఘించి, ఎలాంటి జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా అదనపు అంతస్తును నిర్మిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. దీనిపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని భవన యజమానికి గతంలోనే పలుమార్లు స్పష్టంగా తేల్చిచెప్పారు. అధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా యజమాని నిర్మాణ పనులను కొనసాగించడంతో టౌన్ ప్లానింగ్ విభాగం నిబంధనల ప్రకారం లిఖితపూర్వక నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్నప్పటికీ యజమాని నుంచి ఎలాంటి స్పందన రాకపోవడమే కాకుండా మొండిగా పనులు సాగించడంతో ఉన్నతాది , కారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లారు .

**ఉన్నతాధికారుల ఆదేశాలతో కూల్చివేత:**

ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాల మేంకు టౌన్ ప్లానింగ్ బృందం మంగళవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని, అక్రమంగా నిర్మించిన పై అంతస్తు స్లాబ్‌ను కూల్చి వేసింది. ఉపేక్షించేది లేదు --

**అధికారుల హెచ్చరిక:**

ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ, "ఎన్నిసార్లు వారించినా, నోటీసులు ఇచ్చినా లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఈ కూల్చివేత చర్యలు చేపట్టాం. నిబంధనలు అతిక్రమించి ఎవరు నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తప్పవు. అనుమతులు లేని నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు" అని హెచ్చరించారు. భవన నిర్మాణాలు, అదనపు అంతస్తులు నిర్మించే వారు తప్పనిసరిగా జిహెచ్ఎంసి శాఖ నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, లేనిపక్షంలో కూల్చివేతలతో పాటు క్రిమినల్ చర్యలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# రోడ్డుపై మార్కెట్‌తో ట్రాఫిక్ సమస్య

## వ్యాపారులకు అండగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

- సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 ఎదురుగా మార్కెట్‌కు స్థల పరిశీలన

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలో గురువారం, ఆదివారం నిర్వహించే వారపు సంత వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, రోడ్లపై దుకాణాలు పెట్టవద్దని జీహెచ్ఎంసీ సిబ్బంది హెచ్చరించడంతో వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రోడ్డుపై వ్యాపారాలు చేసుకునే వీలులేక, జీవనోపాధి కోల్పోయే పరిస్థితి రావడంతో మార్కెట్ వ్యాపారులంతా కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిని ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, ప్రధాన రహదారులపై మార్కెట్లు నిర్వహించడం వల్ల వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని, ప్రజా రవాణాకు ఆటంకం కలిగితే అధికారులు కానీ, ప్రజలు కానీ ఊరుకోరని పేర్కొన్నారు. అదే సమయంలో చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా, అమీన్‌పూర్ నుంచి నవ్య చౌరస్తాకు వెళ్లే మార్గంలో గల సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించి మార్కెట్ ఏర్పాటుకు కేటాయించారు. ఆ స్థలాన్ని వెంటనే జేసీబీలతో చదును చేయించి, వ్యాపారాలకు, వినియోగదారులకు అనుకూలంగా తగిన విద్యుత్ లైట్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాజీ చైర్మన్‌కు వ్యాపారుల కృతజ్ఞతలు ఈ సందర్భంగా మార్కెట్ వ్యాపారులు మాట్లాడుతూ.. "గత రెండు, మూడు వారాలుగా జీహెచ్ఎంసీ అధికారులు రోడ్లపై దుకాణాలు వేయవద్దంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఎక్కడికి వెళ్లాలో తెలియక మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గారిని సంప్రదించాం. మా సమస్య విన్న వెంటనే ఆయన అత్యంత సానుకూలంగా స్పందించి, వెంటనే ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. అంతేకాకుండా జేసీబీతో స్థలాన్ని శుభ్రం చేయించి, లైట్లు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చి మా పొట్ట నింపారు" అంటూ వ్యాపారులంతా తుమ్మల పాండురంగారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, దశరథ్, యాదగిరి, స్థానిక నాయకులు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పీఎన్ఆర్ కాలనీ స్మశాన వాటిక వద్ద

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి
- పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని పీఎన్ఆర్ కాలనీ పక్కన ఉన్న స్మశాన వాటిక సమీపంలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డిలతో కలిసి ఆయన భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. పీఎన్ఆర్ కాలనీ పరిసర ప్రాంత ప్రజలు, స్మశాన వాటికకు వచ్చే వారు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యను పరిష్కరించేందుకు ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత గుత్తేదారులను, అధికారులను ఆదేశించారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి వార్డు, కాలనీ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నామని, స్థానికుల సంక్షేమమే ధ్యేయంగా పాలకవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినందుకు కాలనీవాసులు చైర్మన్‌కు, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దశరథ్, యాదగిరి, రామ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# చేగుంట జెడ్పీ పాఠశాలలో

## ఘనంగా హిందీ దివస్



**చేగుంట సెప్టెంబర్ 15 మెదక్ టుడే న్యూస్**

ఈరోజు చేగుంట లోని జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ దివస్ నిర్వహించుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం 14 సెప్టెంబర్ న హిందీ దివస్ జరుపుకుంటాము. హిందీ భాష గొప్పతనాన్ని నిత్యజీవితంలో హిందీ భాష ప్రాముఖ్యాన్ని పాఠశాలలోని హిం దీ ఉపాధ్యాయుడైనటువంటి గర్దాస్ మనోహర్ రావు వివరించడం జరిగింది. ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు పాటలు, పద్యాలు, ఉపన్యాసాలు, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ ఉప రాజేశ్వర్ సార్, సుధాకర్ సార్ రఘుపతి సార్ రాధా మేడమ్, సురేందర్ సార్, లక్ష్మణ్ సార్, రమాదేవి, రమా, వెంకటేశం, రేఖ, ఉమామ హేశ్వరి, ఉమా, పిడి శారదా హిమవర్ష పాల్గొనడం జరిగింది.

# కర్నాల్ పల్లి ప్రధానోపాధ్యాయులు

## చిట్టబోయిన సత్యనారాయణకు ఘన సన్మానం

**చేగుంట సెప్టెంబర్ 15 మెదక్ టుడే న్యూస్**



కర్నాల్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లయన్స్ క్లబ్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిట్టబోయిన సత్యనారాయణ గ్రామ సర్పంచ్ దుర్గా రాములు గౌడ్ ఘనంగా సన్మానించారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు రావడం గ్రామానికే గర్వకారణమని, పాఠశాల అభివృద్ధికి పంచాయతీ పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వడియారంలో చేయూత నూతన పెన్షన్ల పరిశీలన



**చేగుంట సెప్టెంబర్ 15 మెదక్ టుడే న్యూస్**

వడియారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత నూతన పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ రామ్ మనోహర్ రావు గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నూతన పెన్షన్ల కోసం అప్లికేషన్ పెట్టుకున్న వారిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్ పాల్ రెడ్డి ఉప సర్పంచ్ నాగరాజు వార్డు సభ్యులు గయాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలు విసర్జన చెరువులను

## పరిశీలించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు

- భక్తుల భద్రతే ధ్యేయం.. విద్యుత్ నిబంధనలు పాటించాలి
- ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ లేకుండా నిరంతర నిఘా
- మేడ్చల్ జోన్ సీఈ రమేష్, ఎస్ఈ సుధీర్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**





సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలతో పాటు నిమజ్జనం జరిగే స్థానిక చెరువులను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేడ్చల్ జోన్ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీర్ రమేష్, సంగారెడ్డి జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ సుధీర్, పటాన్‌చెరు డివిజనల్ ఇంజినీర్ భాస్కర్, ఏడీఈ సంజీవ్‌లు పలు మండపాల వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కొలువుదీరిన మహా గణనాథుని మండపాన్ని అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన ఘాట్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రత్యేక తనిఖీలు: అనంతరం మధ్యాహ్నం వేళ స్థానిక చెరువుల వద్దకు చేరుకున్న ఉన్నతాధికారులు, రాబోయే నిమజ్జన వేడుకలకు సంబంధించి విద్యుత్ ఏర్పాట్లను సమీక్షించారు. చెరువుల పరిసర ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద లోడ్ సామర్థ్యం, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను స్వయంగా తనిఖీ చేశారు. అధిక లోడింగ్ వల్ల విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా లోడ్ బ్యాలెన్సింగ్ చేయాలని, అవసరమైన చోట అదనపు లోడ్ సామర్థ్యాన్ని అందుబాటులో ఉంచాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఈ రమేష్, ఎస్ఈ సుధీర్ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల రక్షణే ప్రధాన బాధ్యతని స్పష్టం చేశారు. భారీ విగ్రహాల వద్ద లైటింగ్, విద్యుత్ అలంకరణల్లో అత్యంత నాణ్యమైన వైరింగ్ మాత్రమే వాడాలి. ఎక్కడా వైర్లు వేలాడకుండా, బహిరంగంగా కట్ కాకుండా సరైన ఇన్సులేషన్ ఉండేలా చూసుకోవాలి. వర్షం లేదా తేమ కారణంగా షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. లోకల్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడకుండా నిర్వాహకులు నిబంధనల ప్రకారమే కనెక్షన్లు తీసుకోవాలి. విసర్జన చెరువుల మార్గాల్లో హైటెన్షన్, లోటెన్షన్ వైర్ల కింద గణేష్ శోభాయాత్ర వాహనాలు వెళ్లేటప్పుడు విద్యుత్ లైన్ల ఎత్తును గమనించి తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు, వైర్లు తెగిపడటం వంటివి గమనిస్తే వెంటనే సిబ్బందికి సమాచారం అందించాలి ఈ కార్యక్రమంలో పటాన్ చెరు రూరల్ (ఏ ఈ) రామకృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



- గర్భిణీ స్త్రీలపై డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.

**చేగుంట సెప్టెంబర్ 15 మెదక్ టుడే న్యూస్**

మంగళవారం చేగుంటలోని పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యం ఎలా అందుతుంది అని అడిగి తెలుసుకున్నారు. రూములు, మెడికల్ స్టోర్ ను, డాక్టర్ల సమయపాలన హాజరు పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. నెలలు నిండుతున్న గర్భిణీలపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హైరిస్కు కేసులను ఎలా పరిష్కరిస్తున్నారని, హైరిస్కు కేసుల విషయంలో జిల్లా ఆస్పత్రి నుంచి ట్యాగ్ చేయాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

## కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి కేటీఆర్



ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి. బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం. 22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారని, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభు త్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు' అని అన్నారు. ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులచే ప్రత్యేక 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు

**అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**

వారాంతంలో నిర్వహించిన ప్రత్యేక 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు (జూ) 292 మంది నిందితులను పట్టుకున్నారు.వాహన రకాల వారీగా నమోదు చేసిన కేసుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ద్విచక్ర వాహనాలు: 240
త్రిచక్ర వాహనాలు: 12
నాలుగు చక్రాల వాహనాలు: 40
భారీ వాహనాలు: 00

నిందితులను వారి రక్తంలోని ఆల్కహాల్ స్థాయిల (BAC) ఆధారంగా వర్గీకరించారు:

248 మంది నిందితులలో దీూజ స్థాయిలు 36 mg/100 ml నుండి 200 ml100 ml మధ్య ఉన్నాయి.
30 మంది నిందితులలో దీూజ స్థాయిలు 201 mg/100 ml నుండి 300 ml/100 ml మధ్య ఉన్నాయి.
14 మంది నిందితులలో దీూజ స్థాయిలు 301 mg/100 ml నుండి 550 ఎగ్ర/100 ఎశ్రీ మధ్య ఉన్నాయి.నిందితులందరినీ గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తారు.

మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు మరోసారి స్పష్టం చేస్తున్నారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వారిపై లిభారతీయ న్యాయ సంహిత, 2023లిలోని సెక్షన్ 105 ('హత్యగా పరిగణించబడని నరహత్య' – కింద కేసు నమోదు చేయబడుతుంది. ఈ సెక్షన్ ప్రకారం గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించబడతాయి.



గత వారం మరియు ప్రస్తుత వారంలో:
గౌరవనీయ న్యాయస్థానాలు మొత్తం 681 'డ్రంక్ అండ్ డ్రైవ్' (ణణ) కేసులను పరిష్కరించాయి. వీటిలో:(18) మందికి జరిమానా మరియు జైలు శిక్ష విధించబడింది,(07) మందికి జరిమానా మరియు సామాజిక సేవ శిక్ష విధించబడింది,(656) మందికి కేవలం జరిమానా మాత్రమే విధించబడింది.
ూణజూ ట్రాఫిక్ అడ్మిన్,జి. నరేందర్

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసిన మజ్జి శ్రీను





**విజయనగరం, సెప్టెంబర్ 15:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ ని విజయనగరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన ఉమ్మడి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా మాట్లాడుకుని, జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో చిన్న శ్రీను పాల్గొని మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి శ్రీ నారా లోకేష్ గారి దిశానిర్దేశంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ద్వితీయ శ్రేణి నాయకులతో కలిసి పని చేస్తామని, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకుల సమన్వయంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, నాయకుల, కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగడం, అన్ని వర్గాలను కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని మజ్జి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జనసేన నాయకురాలు తూర్పు కాపు చైర్మన్ పాలవలస యశస్విని, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ నియమాలను పాటించాలి

- బి దత్తిరాజేరు మండలం నుండి 130 కుటుంబాలు టిడిపి తీర్థం
- పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్






**విజయనగరం, సెప్టెంబర్ 15,**
తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ నియమాలను పాటించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం దత్తిరాజేరు మండలం మరడాం, మరివలస, అడవి కొత్తవలస గ్రామానికి చెందిన 130 కుటుంబాల వారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సారధ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు ముగడ సునీత రామకృష్ణ, వైసీపీ నాయకులు మల్లారపు పైడిరాజు, వర్రీ నాగేశ్వరరావు, పొందూరి సాంబయ్య, ఈదుపల్లి అప్పలనాయుడు తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. అతి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజారిటీతో కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దత్తిరాజేరు పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు మిత్తిరెడ్డి రామ, తాడి సాంబమూర్తి, ఆలమూరు నారాయణరావు, బంగారీ, పోతల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

# పాతూరులో విషాదం.. ఒకే రోజు ఇద్దరు అన్నదమ్ములు మృతి





**కామవరపుకోట ( ఏలూరు జిల్లా కింగ్ న్యూస్ ప్రతినిధి), సెప్టెంబర్ 15,**
అన్నదమ్ముల ఆత్మీయ బంధానికి వెలకట్టలేము. ఒకేసారి పుట్టకపోయినప్పటికీ అన్నదమ్ముల రక్తసంబంధం విడదీయరానిదని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అన్నదమ్ములలో ఎటువంటి కుటుంబ తగాదాలు ఉన్నప్పటికీ ఎదుటివారు అన్నదమ్ములను ఏదైనా అంటే పౌరుషంతో వారి మధ్య ఉన్న సంబంధాన్ని ఇరుగుపొరుగు వారికి తెలియచేసి మా బంధం ఒకటేనని చాటి చెప్పిన సంఘటనలు కోకొల్లలు. అనేక సినిమాలలో సైతం అన్నదమ్ముల మధ్య గొడవలు పెట్టి కుటుంబాలను విడగొట్టిన పక్షంలో సినిమా ఆఖరిలో అన్నదమ్ముల బంధం విలువను తెలియచేస్తూ కలిసి పోవడం జరుగుతుంది. అటువంటి అన్నదమ్ములు ఒకే రోజు కొన్ని గంటల వ్యవధిలో మృతిచెందడం గ్రామస్తులను తీవ్రంగా కలిచివేసింది. మండలంలోని పాతూరులో రామాలయం సమీపంలో నివాసం ఉండే అన్నదమ్ములు పాకలపాటి వెంకయ్య ( 81), పాకలపాటి సుబ్బారావు ( 77) మృతిచెందారు. ఉదయం తమ్ముడు సుబ్బారావు మృతిచెందగా, సాయంత్రం అన్న వెంకయ్య మృతిచెందారు. వెంకయ్య వయోఃభారంతోనూ, సుబ్బారావు అనారోగ్యంతో మృతిచెందారు. నాలుగు దశాబ్దాలకు పైగా వ్యవసాయ రంగంలో కలిసిమెలిసి పనిచేయడంతో పాటు గ్రామస్తులకు అన్నదమ్ములు ఇద్దరూ తలలో నాలుకలా మెలిగేవారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. వీరిలో వెంకయ్య తనయుడు పాకలపాటి ప్రసాద్, సుబ్బారావు తనయుడు పాకలపాటి దుర్గారావు (పీడీఆర్) ఇద్దరూ కామవరపుకోట మండల ప్రజలకు కూరగాయల వ్యాపారస్తులుగా సుపరిచితులు. వీరి కుటుంబాలను కామవరపుకోట సొసైటీ చైర్మన్ ఘంటా మాధవరావు, మాజీ సర్పంచ్లు నెక్కలపు సూర్యనారాయణ, ఘంటా సత్యంబాబు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# ప్రజాసేవలో నందారం మార్క్ సొంత ఖర్చుతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం

- అడిగిందే తడవుగా కమ్యూనిటీ హాల్.. నందారం నరసింహా గౌడ్‌పై కాలనీవాసుల ప్రశంసల జల్లు
- పదవి లేకున్నా ప్రజాసేవే ధ్యేయం: నందారంను కొనియాడిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15:**
**(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కాలనీల అభివృద్ధికి సొంత నిధులు వెచ్చించి ప్రజాసేవలో ముందుండడం ఎంతో అభినందనీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-2లో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన సొంత నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందారం నరసింహా గౌడ్ ఎమ్మెల్యేతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి భవనాన్నిప్రారంభించారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ: పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేయడమే నిజమైన నాయకత్వ లక్షణమని కొనియాడారు. నందారం నరసింహా గౌడ్ స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి,



తన సొంత నిధులతో ఇంతటి సువిశాలమైన కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. శుభకార్యాలు, కాలనీ సమావేశాలు, పండుగలు జరుపుకోవడానికి ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

**మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మాట్లాడుతూ:**
ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను నిరంతరం పనిచేస్తానని, కాలనీవాసులు తమ అవసరాన్ని తెలిపిన వెంటనే వారి కోరిక మేరకు ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ డివిజన్ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.కాలనీవాసుల కృతజ్ఞతలు:వినాయక చవితి పర్వదినం వేళ నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం కావడంపై ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-2 నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. "మేము అడగగానే ఇంత పెద్ద కమ్యూనిటీ హాల్ కట్టించి ఇచ్చిన నందారం నరసింహా గౌడ్ గారి కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో, ఆ దేవుడి దయతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నాం. శుభ సందర్భంలో మా కాలనీకి ఇంతటి చక్కని సౌకర్యం కల్పించినందుకు ఆయనకు, ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం" అని కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్, యూనిస్, తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందారం రమేష్, గౌడ్,జగదీష్, దాస్ యాదవ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-2 వాసులు, రాజ మల్లేష్, హర్షవర్ధన్ రెడ్డి, కనకరాజు, ఆకుల కృష్ణ, సందీప్ రెడ్డి,దీపక్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రమోద్, జోహార్,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది.

హైదరాబాద్ : 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ సంస్థకే చెందుతుందని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్‌కు వ్యతిరేకంగా తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్?ను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టేసింది.పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టుహైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదన్న సుప్రీంకోర్టు తగిన సమయంలో దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని స్పష్టం చేసింది. దీంతో జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పిటిషన్?ను డిస్మిస్ చేసింది. సికింద్రాబాద్ ప్రాంతంలో వివాదాస్పద భూమి ప్రైవేటు(శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్) వారికి చెందినదే అని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కేవియట్ దాఖలు చేసింది. ఈ భూమి వ్యవహారంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కేసు నమోదైన సంగతి తెలిసిందే.లోతుకుంట భూములపై సర్వే పూర్తయ్యాక వాస్తవాలు తెలుస్తాయిలోతుకుంటలో 40 ఎకరాల భూవివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్?ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు.

# పెన్షన్ల దరఖాస్తుకు రెండు రోజుల గడువు పెంపు

**- దరఖాస్తుదారులకు మరో అవకాశం**
**- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల దరఖాస్తుల గడువు 18వ తేదీ వరకు పొడిగింపు**
**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**అమరావతి, సెప్టెంబర్ 15 :** అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి మరో అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన గడువును సెప్టెంబర్ 18, 2026 వరకు పొడిగించినట్లు మంత్రి వెల్లడించారు. గతంలో సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించగా, అర్హులైన వారు ఎవరూ అవకాశం కోల్పోకూడదనే ఉద్దేశంతో మరో రెండు రోజులు గడువు పొడిగించినట్లు తెలిపారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు, డప్పు కళాకారులు, సంప్రదాయ చెప్పుల తయారీదారులు, ట్రాన్స్‌జెండర్లు, వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఇతర అర్హులైన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా సామాజిక భద్రత కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. కొత్త పింఛన్ దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, ఈ-కేవైసీ ప్రక్రియ కోసం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారుఅర్హులైన వారు నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి, సంబంధిత ధృవపత్రాలతో సమీపంలోని స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు కేంద్రంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం సిస్టమ్ జనరేటెడ్ అక్నాలెడ్జ్‌మెంట్ అందజేస్తారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 62 లక్షల మంది పింఛనుదారులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా ద్వారా ఆర్థిక భరోసా అందిస్తున్నామని, అర్హత ఉన్న ఒక్క వ్యక్తి కూడా సామాజిక భద్రతకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులు ఈ అదనపు అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకుని సెప్టెంబర్ 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

**- ఏలూరు జిల్లా వాసులలో విషాదం**
**- వైజాగ్ సీతమ్మధార తన ఇంటి వద్ద గుండెపోటుతో మృతి చెందిన ఆళ్ల నాని**
**- సంతాపం వ్యక్తం చేసిన సీఎం డిప్యూటీ సీఎం ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు**







**ఏలూరు, సెప్టెంబర్ 15, కింగ్ న్యూస్ ప్రతినిధి,**
ఆంధ్ర రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మరియు ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని (57) విశాఖపట్నం సీతమ్మధారలో ఆయన స్వగృహం నందు ఉండిపోటుతో హఠాన్మరణం పొందారు. ఆళ్ల నాని రాజకీయ ప్రస్థానం1994లో ఇండిపెండెంట్ అభ్యర్థి ఏలూరు ఎమ్మెల్యేగా ప్రారంభమైంది. అప్పటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అనంతరం 1999లో కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తదుపరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వైస్సార్ గారి హయాంలో కాంగ్రెస్ పార్టీ తరపున 2004 ఎమ్మెల్యే గా, 2009లో ఎమ్మెల్యే గా గెలిచారు , 2014లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి పాలవటంతో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి 2017లో ఎమ్మెల్యేల తరఫునుండి ఎమ్మెల్సీ గా అవకాశం ఇచ్చారు. 2019లో వైసీపీ తరఫున ఏలూరు ఎమ్మెల్యేగా గెలిచిన ఆళ్ల నాని ఆరోగ్యశాఖ మరియు ఉపముఖ్య మంత్రి గా పనిచేశారు. కోవిడ్-19 (కరోనా) మహమ్మారి విజృంభించిన క్లిష్ట సమయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు, తీసుకున్న నిర్ణయాలు రాజకీయంగా ఎంతో ప్రశంసలు అందుకున్నాయి. ఏలూరు రాజకీయాల్లో ఒక సౌమ్యుడైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన అకాల మరణం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద లోటుగా పరిగణించబడుతోంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా ఆళ్ల నాని పనిచేశారు. అనంతరం 2024 లో జరిగిన ఎన్నికలలో ఏలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి ఓడిపోయారు. జగన్మోహన్ రెడ్డికి నమ్మినబంటుగా ఉన్న ఆళ్ళ నాని అనంతరం టీడీపీ లో జాయిన్ అయ్యారు. తెలుగుదేశం పార్టీలో చేరినప్పటి నుండి రాజకీయాల్లో చురుకుగా లేకపోవడం ఆయన డైలమాలో పడింది. ఏలూరు జిల్లాలో తనదైన శైలిలో రాజకీయాలలో ఒక ముద్ర వేసుకోవటంతో పాటు ఆదినుండి కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలో చేరటంతో ఆయనకు అన్ని పార్టీలలో అభిమానులు ఉన్నారని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వివాదరహితులుగా మంచి పేరున్న మాజీమంత్రి ఆళ్ల నాని మరణ వార్త ఏలూరు జిల్లా వాసులకు విషాదాన్ని నింపింది. ఏలూరు నుంచి నియోజకవర్గంలో తనదైన శైలిలో ఏలూరుని అభివృద్ధి చేసి ఏలూరు ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. అయితే ఆళ్ల నాని భౌతికకాయాన్ని సీతమ్మధారలోని తన ఇంటి వద్ద నుండి మంగళవారం రాత్రి సమయానికి ఏలూరు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు, బుధవారం ఏలూరులో అంత్యక్రియలు జరిగే అవకాశం ఉందని సమీప బంధువులు తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, మరియు పలువురు మంత్రులు మాజీ మంత్రి ఆళ్ల నాని మృతికి సంతాపాన్ని వ్యక్తం చేయటంతో పాటు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన మృతి పట్ల ఏలూరు జిల్లాలోని పలు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పలువురు రాజకీయ ప్రతినిధులు ఆళ్ల నాని మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. ఇదిలా ఉండగా ఆళ్ల నాని జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పక్కనే ఉన్న టీక్కినవారిగూడెం కాగా ఏలూరు దత్తత వెళ్లారు. అలాగే వారి అమ్మమ్మ గారిది కామవరపుకోట మండలం ఉప్పలపాడు గ్రామం కావడంతో ఇక్కడ కూడా విషాదఛాయలు అలుముకున్నాయి.

## 45 ఏళ్ల క్రితం... ఉజ్జయినిలోని ఓ చిన్న స్వర్ణకారుడి దుకాణంలో ఓ యువతి బంగారు హారం కొట్టేసి... క్షణాల్లో మాయమైంది.



పోలీసులు ఎంత వెతికినా ఆచూకీ లేదు.ఆమె ఎవరు? ఎక్కడికి వెళ్లింది? ఎలా అదృశ్యమైంది? సమాధానం లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి.కాలం గడిచిపోయింది.ఆ యువతి తన పేరును మార్చుకుంది... తన గతాన్ని పాతిపెట్టింది...45 ఏళ్ల పాటు ఎవరికీ అనుమానం రాకుండా మరో వ్యక్తిలా జీవించింది.అంతా ముగిసిపోయిందని ఆమె అనుకుంది.కానీ... 2026లో ఒకౄ× ఫొటో ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది.80ల నాటి ట్రెండ్‌లో తనను తాను చూపించుకోవాలనే సరదాతో...ౄ×తో ఓ పాతకాలపు ఫొటోను తయారు చేయించుకుంది.ఆ ఫొటోను జ్ఞాపకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.అక్కడే కథలో అసలు ట్విస్ట్ మొదలైంది.ఆ ఫొటో ఎవరో ఒకరి కంటపడింది కాదు...45 ఏళ్ల క్రితం ఆ బంగారు హారం దొంగిలించబడిన దుకాణం యజమాని కంటపడింది.45 ఏళ్ల క్రితం తన దుకాణంలో కనిపించిన ఆ యువతి ముఖం...కాలం మార్చినా, పేరు మార్చినా...ఆ ఫొటోలో మాత్రం మళ్లీ అతని ముందుకొచ్చింది.పోలీసులు రంగంలోకి దిగారు.విచారణ మొదలైంది.45 ఏళ్లుగా మూసుకుపోయిన ఆ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది.చివరకు...45 ఏళ్ల క్రితం జరిగిన ఆ దొంగతనాన్ని ఆమె ఒప్పుకుంది.ఎవరికీ తెలియకుండా దాచుకున్న గతాన్ని...ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పెట్టుకున్న ఒక్క ఫొటో బయటపెట్టింది.కాలం కొన్ని రహస్యాలను మరచిపోతుంది...కానీ ఆధారాలను ఎప్పటికీ చంపదు.45 ఏళ్ల క్రితం దాచుకున్న ముఖం...2026లో ౄ× సృష్టించిన ఓ ఫొటోలో తిరిగి కనిపించింది.80ల జ్ఞాపకాల్లోకి ఒక్కసారి తిరిగి వెళ్లాలనుకున్న ఆమెకు...ఆ ప్రయాణమే 45 ఏళ్ల రహస్యానికి ముగింపు పలికింది.

# 150వ రోజుకి చేరిన యూత్ టైం బ్యాంక్ సేవలు

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక చొరవతో విజయవంతంగా ముందుకు**
**- సేవలో భాగస్వాములవుతున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపిన కలెక్టర్**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి**








**విజయవాడ, సెప్టెంబర్ 15, 2026**

లక్ష్మీశ జిల్లాలో ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంకు సేవలు మంగళవారం నాటికి 150 రోజులు పూర్తిచేసుకున్నాయని యూత్ టైం బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు ప్రారంభించిన యూత్ టైం బ్యాంకు సేవలు ప్రతిరోజు వృద్ధులకు వికలాంగులకు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందిస్తున్నారు. 2026, మార్చి 17న ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలు ప్రతిరోజు జిల్లా ప్రజలకు సేవలందించడం అభినందించదగ్గ విషయమని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశఅభినందించారు. ఈరోజు యూత్ టైం బ్యాంకు సేవలో భాగంగా ఆదిత్య డిగ్రీ కాలేజ్ గర్ల్స్ క్యాంపస్ నుండి 30 మంది వాలంటీర్లు పాల్గొని రోగులకు వివిధ సేవలు అందించారు. యూత్ టైం బ్యాంక్ వాలంటీర్లు హాస్పిటల్ కి వస్తున్న రోగులకు ఆన్లైన్లో ఓపీ నమోదు, డాక్టర్ ను సంప్రదించడం, టెస్టులు చేయించడం, మెడిసిన్స్ తీసుకోవడం వంటి సేవలు అందిస్తున్నారని గవర్నమెంట్ హాస్పిటల్ తో పాటు కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా విరు క్రమం తప్పకుండా సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు కోఆర్డినేటర్ లను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న యూత్ టైం బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ ఇన్స్పెక్టర్ రామారావు గారు, జాఫర్, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో 70 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**16 నుంచి 23 వరకు దరఖాస్తుల స్వీకరణ**




**యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 15 (పోలీస్ నిఘా):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పొరుగు సేవల పద్ధతిలో భర్తీ చేయనున్న 24 విభాగాల్లోని 70 ఖాళీ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీమ్ మెంబర్ సెక్రటరీ బి.శాంతిశ్రీ తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 16 నుంచి 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పని దినాల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు యాదాద్రి భువనగిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు నమూనాను డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలోని తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్), రూమ్ నంబర్ ఎఫ్8, మొదటి అంతస్తు, కలెక్టరేట్‌లో సమర్పించాలని సూచించారు.పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని ఆమె సూచించారు.

# అక్షరాంధ్ర పుస్తకం నిరక్షరాస్యులకు వరం

**- మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ చే అక్షర ఆంధ్ర పుస్తకావిష్కరణ**

**విజయనగరం, సెప్టెంబర్ 15,**
అక్షరాంధ్ర పుస్తకం నిరక్షరాస్యులకు వాలంటీర్లకు వరం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మరియు ఎమ్మెల్సీ


గాదె శ్రీనివాసులునాయుడు లచే అక్షర ఆంధ్ర పుస్తక ఆవిష్కరణ

చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి ఉపసంచాలకులు వయోజన విద్యాశాఖ శ్రీ అల్లు సోమేశ్వరరావు వివరించడం జరిగింది. ఉల్లాస్ అక్షర ఆంధ్ర మూడవ విడత అక్షరాస్యత కార్యక్రమం లో భాగంగా విజయనగరం జిల్లాలో 1,26,422 మంది నిరక్షరాస్యులకు మరియు 12,642 మంది వాలంటీర్ టీచర్లకు అక్షరాంధ్ర మార్గదర్శిని, అక్షర ఆంధ్ర సంక్షిప్తవాచకం మరియు సాధన పత్రాలు పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయరాం,
ఉపాధ్యాయులు మోహన్ రావు పాల్గొన్నారు

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..